# సీఎం కృషితోనే జలసిరులు

- స్వరాష్ట్రంలో కరువు పరిస్థితులు పోయాయి
- మంత్రి కొప్పుల ఈశ్వర్
- ధర్మపురిలో ₹60.80 కోట్లతో ఎత్తిపోతల పథకానికి భూమిపూజ



రాయపట్నం కూడలి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ఈశ్వర్

ధర్మపురి,అక్టోబర్ 6 : తెలంగాణ రాక ముందు దారుణమైన కరువు పరిస్థితులు ఉండేడివని, రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సీఎం కేసీఆర్ కృషితోనే కరువు నేలల్లో జలసిరులు కురుస్తున్నాయని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, మైనార్టీ, దివ్యాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా ధర్మపురి వద్ద గోదావరి ఆధారంగా అక్కెపెల్లి చెరువు నింపేందుకు ₹60.80 కోట్లతో ఎత్తిపోతల పథకం నిర్మాణానికి ఎంపీ వెంకటేశ్‌నేతకానితో కలిసి శుక్రవారం భూమిపూజ చేశారు. రాయపట్నం కూడలి వద్ద ₹3.5 కోట్ల ఎస్డీఎఫ్ నిధులతో కూడలి అభివృద్ధి, సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల మంత్రి మాట్లాడుతూ, ఒకప్పుడు భూగర్భ జలాలు ఎక్కడో అడుగంటి పోయి ఉండేవని, నోళ్లు తెరిచిన బీళ్లు, నారుపోసి మొగులుకేసి చూసే రైతన్నల ముఖాలు చేసే వాళ్లని గుర్తు చేశారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత పరిస్థితులు మారాయని చెప్పారు. స్వరాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగంపై దృష్టి పెట్టడం, మిషన్ కాకతీయతో చెరువులకు పూర్వ వైభవం తీసుకురావడం, ప్రాజెక్టులు నిర్మించడం వంటి చర్యలతో భూగర్భ జలాలు పెరిగాయని చెప్పారు. కరువు పరిస్థితులు క్రమక్రమంగా తొలగిపోయాయన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో గోదావరి నది ఆధారంగా 13 ఎత్తిపోతల పథకాలను నిర్మించుకున్నామన్నారు. ధర్మపురి ప్రాంత వరప్రదాయినిగా పిలువబడే అక్కపెల్లి చెరువు పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయని, ఈ చెరువును గోదావరి నీటితో నింపేందుకు ఎత్తిపోతల పథకం నిర్మించనున్నట్లు చెప్పారు. ఊహించని రీతిలో ధర్మపురి క్షేత్రంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. ధర్మపురి క్షేత్రానికి వచ్చే భక్తులకు రాయపట్నం వద్ద కూడలి వద్ద ఘన స్వాగతం పలికే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. కూడలి మధ్యలో గరుడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ చిట్టిబాబు, జడ్పీటీసీ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, నాయకులు ఒడ్నాల మల్లేశం, తరాల కార్తీక్, చీర్నేని నర్సయ్య, రాయపట్నం సర్పంచ్ ఈర్ల చిన్నక్క-మొండయ్య పాల్గొన్నారు.

### మంతి ఈశ్వర్ కృషితో ఎనలేని ప్రగతి

మంత్రి కొప్పుల ఈశ్వర్ కృషితో ధర్మపురి నియోజకవర్గం ఎనలేని అభివృద్ధి సాధించింది. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో ప్రగతి పరుగులు పెడుతున్నది. సీఎం కేసీఆర్ నేతృత్వంలో వ్యవసాయం రంగాన్ని ఎంతగానో అభివృద్ధి చేశారు. ఒకప్పుడు నియోజకవర్గంలో 40 వేల ఎకరాలు కూడా సాగు కాని పరిస్థితులుండేటివి. ఇప్పుడు లక్షా 50వేల ఎకరాలకు సాగునీరందుతున్నది. పంటలు సమృద్ధిగా పండుతున్నాయి. ధర్మపురి ప్రాంతంలో రైతన్న రాజు లెక్క బతుకుతున్నడు. ఇందతా సీఎం కేసీఆర్ సహకారం, మంత్రి ఈశ్వర్ కృషి వల్లనే సాధ్యమైంది.

**- పెద్దపెల్లి ఎంపీ వెంకటేశ్ నేతకాని**

# పౌష్టికాహారమే లక్ష్యం

- అల్పాహారం, మధ్యాహ్నంతో పేద పిల్లలకు మేలు
- మంత్రి కొప్పుల ఈశ్వర్
- చెందోలిలో ఎంపీ వెంకటేశ్ నేతకానితో కలిసి 'సీఎం బ్రేక్ ఫాస్ట్' ప్రారంభం

గొల్లపల్లి, అక్టోబర్ 6 : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో ఉదయం అల్పాహార పథకాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, మైనార్టీ, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం గొల్లపల్లి మండలం చెందోలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆయన పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేతకానితో కలిసి 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అల్పాహారాన్ని వడ్డించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు పౌష్టికాహారం అందించి, చదువుపై దృష్టి సారించేలా చేసి వారిని ఉన్నత లక్ష్యాలకు చేర్చడమే సీఎం కేసీఆర్ ఆలోచనా విధానమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు కూలీ పనులు చేసుకుని జీవించే వారే ఎక్కువగా ఉంటారని, వారి పిల్లలకు సరైన ఆహారం అందించి పాఠశాలకు పంపడం స్థోమతకు భారంగా మారి, చదువులు మాన్పించి పనులకు తీసుకెళ్లే వారు సైతం ఉన్నారని తెలిపారు. ఈ క్రమంలో పాఠశాలల్లో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం దొరుకుతందంటే విద్యార్థులంతా పాఠశాలల్లోనే ఉంటారని, పాఠశాలకు రావడం వల్ల వారికి విద్యకు ఉన్న విలువలు తెలిసి లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని, వాటి సాధనకు కష్టపడుతారని చెప్పారు. ప్రతీ విద్యార్థి ఓ లక్ష్యం పెట్టుకుని చదవాలని సూచించారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 27,147 ప్రభుత్వ పాఠశాలల్లోని 23 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేతకాని మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ పేదింటి విద్యా కుసుమాలను ఉన్నత శిఖరాలకు చేర్చాలనే ఉద్దేశంతో 'మన ఊరు మన బడి' కార్యక్రమం తీసుకున్నారని చెప్పారు. ఇప్పుడు 'సీఎం బ్రేక్ ఫాస్ట్' పథకం తీసుకువచ్చి విద్యార్థుల్లో పౌష్టికాహార లోపాన్ని దూరం చేస్తున్నట్లు తెలిపారు. సీఎం అన్ని వేళలా విద్యార్థుల బాగు కోసం ఆలోచిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ అలిశెట్టి రవీందర్, ఎంపీటీసీ అశోక్, ఎంపీడీవో నవీన్, ఎంఈవో జమునాదేవి పాల్గొన్నారు.

# గుడిసె లేని తెలంగాణే లక్ష్యం



కొడిమ్యాలలో ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

- కర్ణాటకలో 6 గ్యారంటీలను అమలు చేయాలి
- బీజేపీ ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు జమ చేయాలి
- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- కొడిమ్యాలలో 450 మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాల అందజేత

కొడిమ్యాల, అక్టోబర్ 6: గుడిసె లేని తెలంగాణను చూడాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. శుక్రవారం ఆయన చొప్పదండి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. కొడిమ్యాల, బోయినపల్లి, రామడుగులో గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు, కల్యాణలక్ష్మి చెక్కులు, బతుకమ్మ చీరలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కొడిమ్యాలలోని ఓ ఫంక్షన్ హాల్‌లో 450 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలను అందించి మాట్లాడారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరి జన్ ధన్ ఖాతాల్లో ₹15 లక్షలు జమ చేస్తామన్న ప్రధాని మోడీ, ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఈ హామీలను అమలు చేసిన తర్వాతనే కాంగ్రెస్, బీజేపీ ప్రజలను ఓట్లు అడగాలని పేర్కొన్నారు. పేద ప్రజలకు డబుల్ బెడ్రూం ఇండ్లతో పాటు గృహలక్ష్మి పథకం ద్వారా ₹3లక్షలను అందిస్తునట్లు చెప్పారు.చొప్పదండి నియోజకవర్గంలో మూడు వేల గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం మాదిరిగా కొండగట్టు ఆలయం రూపురేఖలను మార్చనున్నట్లు చెప్పారు. చొప్పదండి నియోజకవర్గాన్ని ₹1600 కోట్లతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, ఎంపీడీవో పద్మజరాణి, ఎంపీవో ప్రవీణ్, సింగిల్ విండో చైర్మన్లు మెన్నేని రాజనర్సింగరావు, పొలు రాజేందర్, వైస్ ఎంపీపీ ప్రసాద్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సర్పంచులు ఏగుర్ల తిరుపతి, బొడ్డు విజయలక్ష్మి, సయ్యద్ హైదర్, మల్యాల అనిత, గరిగంటి మల్లేశం, బందరు ఎల్లవ్వ, గుంటి లక్ష్మీదేవి, ఎంపీటీసీ చీకట్ల సింధు, కో-ఆప్షన్ సభ్యులు నసీరుద్దీన్, బీ ఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పులి వేంకటేశంగౌడ్, నాయకులు అంబటి తిరుమలేశ్, బొడ్డు రమేశ్, నరేశ్, గంగుల మల్లేశం, ల్యాగల రాజేశం, పెద్ది రవికుమార్, చీకట్ల మహేందర్, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, కొలపురం రమేశ్, నేరెళ్ల మహేశ్, బండపెల్లి అంజన్‌కుమార్, కాయిత రాజు, గుంటి ఎల్లయ్య, దుబ్బాక శ్రీనువాస్ ఉన్నారు.

# అర్హులందరికీ ఇండ్ల పట్టాలు

- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- సుల్తానాబాద్‌లో 62 మందికి పట్టాల పంపిణీ



సుల్తానాబాద్: లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

సుల్తానాబాద్, అక్టోబరు 6: ప్రతి గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇండ్ల పట్టాలను అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. శుక్రవారం సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో 62 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అన్నీ వర్గాల వారికి ప్రాధాన్యమిస్తూ, ప్రతి ఇంటికి లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ప్రజల నాడి తెలిసిన నేత మన రాష్ట్రానికి సీఎంగా ఉండడం మన అదృష్టమని తెలిపారు. జీవో 58, 59 ప్రకారం అర్హులైన 62మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశామని పేర్కొన్నారు. ఇంకా పట్టాలు రాని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గృహలక్ష్మి పేరిట మహిళలకు ఇండ్లు కట్టుకునేందుకు రూ. 3 లక్షలు అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతారమేశ్ గౌడ్, ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, ఆర్డీవో మధుమోహన్, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ బుర్ర మౌనికాశ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ పురం ప్రేమ్‌చందర్‌రావు, కౌన్సిలర్లు పారుపెల్లి జ్ఞానేశ్వరీగుణపతి, కూకట్ల గోపి, గుర్రాల శ్రీనివాస్, రెవెల్లి తిరుపతి, అనుమాల అరుణాబాపురావు, గొట్ట లక్ష్మి, చింతల సునీతా రాజు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# మద్దుల చెరువులో బోటు సౌకర్యం

- ప్రారంభించి విహరించిన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, కలెక్టర్

కోరుట్ల, అక్టోబర్ 6: కోరుట్ల శివారులోని మద్దుల చెరువు మినీ ట్యాంకు బండ్‌లో బోటు సౌకర్యం కల్పించారు. శుక్రవారం రెండు బోట్లను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ యాస్మిన్ బాషా, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, అదనపు కలెక్టర్ దివాకర, మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యతో కలిసి కాసేపు చెరువు నీటిలో విహరించారు. రూ. 18 లక్షలతో ఏర్పాటు చేసిన రెండు బోట్లను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.



బోటును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, కలెక్టర్ యాస్మిన్ బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య